# దివ్యాంగులను ఉత్పాదక పౌరులుగా తీర్చిదిద్దాలి



హైదరాబాద్, జూన్19(కెరటం ప్రతినిధి)

దివ్యాంగులను ఉత్పాదక పౌరులుగా తీర్చిదిద్దాలని ఏఎంఎఫ్ ట్రస్టీ, బాహుబలి నిర్మాత, ఆర్కా మీడియా సీఈవో శోబు యార్లగడ్డ తెలిపారు. దివ్యాంగుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఏఎంఎఫ్), జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని జేఎన్వీ రంగారెడ్డి క్యాంపస్‌లో నిర్వహిస్తున్న అతిపెద్ద పారాస్పోర్ట్స్ ప్రత్యేక అవసరాల పిల్లల శిక్షణా శిబిరం మంగళవారం ముగిసింది. ఈ శిబిరం ఈనెల 13న ప్రారంభమైన విషయం విదితమే. ఇది 8వ జాతీయ పారాస్పోర్ట్స్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ హంట్, ట్రైనింగ్ క్యాంప్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ సమితి ప్రిన్సిపాల్, సిబ్బంది, డిప్యూటీ కమిషనర్‌లు తమ పిల్లల అవసరాలు తీర్చేందుకు చేస్తున్న కృషి అద్భుతమన్నారు. ఈ పిల్లల పట్ల భక్తిని మెచ్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ కమిషనర్ గోపాల కృష్ణ మాట్లాడుతూ ఒక కల నిజమైందన్నారు. గత రెండున్నరేళ్లలో ఆదిత్య మెహతా ఫౌండేషన్‌తో మా అనుబంధం ఒక నిర్దిష్ట రూపాన్ని సంతరించుకుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక అవసరాల పిల్లలను 185 మందిని ఇక్కడకు తీసుకు వచ్చి ఎనిమిది రోజుల పాటు ఆతిథ్యం ఇవ్వగలిగామని చెప్పారు. పారా స్పోర్ట్స్‌లో ప్రతిభను గుర్తించి, మరింతగా సానా పెట్టి శిక్షణ ఇవ్వాలనేది మా గౌరవ కమిషనర్ కల అన్నారు. సమ్మిళిత విద్య ఎప్పటి నుంచో పాఠ్యాంశాల్లో అంతర్భాగంగా ఉందన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిజమైన మద్దతు నవోదయ విద్యాలయ సమితి వార్షికోత్సవంలో ఒక రూపాన్ని సంతరించుకుందన్నారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ నుంచి లభించిన మద్దతు, మార్గదర్శకత్వం అమూల్యమైనదని చెప్పారు. నైపుణ్యం, నిబద్ధత, అంకితభావంతోనే ఒక ఆకృతిని ఇవ్వగలిగామన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత పరివర్తనలో మార్పు వచ్చిందన్నారు. ఇది రెండేళ్లుగా గమనిస్తూనే ఉన్నామన్నారు. అంతర్జాతీయ వేదికలపై దేశానికి ప్రాతినిధ్యం వహించిన పిల్లలు ఈ పిల్లలకు సరైన మద్దతు, మార్గదర్శకత్వం అందించాలన్నారు.

ఈ సందర్భంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్ కోచ్, వ్యవస్థాపకుడు ఆదిత్య మెహతా మాట్లాడుతూ ఈ శిబిరం దివ్యాంగ పిల్లలలో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు సహాయపడిందని తెలిపారు. 28 పారా స్పోర్ట్స్‌లో పిల్లలను పరీక్షించామన్నారు. ఈ శిబిరం నుంచి 181 మంది పిల్లలను ఎంపిక చేశామన్నారు. వీరికి వివిధ పారాస్పోర్ట్స్ విభాగాలలో సమగ్ర కౌన్సెలింగ్, హ్యాండ్ ఆన్ అనుభవాన్ని అందించనున్నామని చెప్పారు. ఈ పిల్లలు యూత్ ఏషియన్ గేమ్స్ 2025, పారాలింపిక్స్ 2028లో భారతదేశానికి 100కి పైగా పతకాలు సాధించేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ వికలాంగులకు జీవనోపాధిని అందిస్తూ.. క్రీడలను కొనసాగించేందుకు సహాయం చేసే లాభాపేక్షలేని సంస్థ అన్నారు. ఎన్ఎండీసీ నిర్మాణ్, జీఎంఎంకో, యూఎస్టీ, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్, ఆల్కాన్ సహా అనేక మంది స్పాన్సర్‌లు, భాగస్వాములు మద్దతు ఇస్తున్నారని చెప్పారు. ఈ శిబిరం ఆరు రోజులు జరిగిందన్నారు. షిల్లాంగ్, హైదరాబాద్, భోపాల్, పాట్నా, పూణే, చండీగఢ్, లక్నో, జైపూర్ తదితర ఎనిమిది ప్రాంతాల నుంచి జవహర్ నవోదయ విద్యాలయాల పిల్లలు హాజరయ్యారని చెప్పారు. ఈ పిల్లలు మొదటి రౌండ్‌లో 800 మందికి పైగా వైద్య పరీక్షలు చేసిన తర్వాత షార్ట్‌లిస్ట్ చేసిన వారన్నారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ ఒక పైకప్పు కింద ఈ చిన్న పిల్లలను పారాస్పోర్ట్స్ ప్రపంచానికి పరిచయం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

**పారా సైక్లిస్టులకు సత్కారం**

కజకిస్తాన్‌లో ఇటీవల జరిగిన ఆసియా పారాసైక్లింగ్ ఛాంపియన్‌షిప్ 2024లో పతకాలు సాధించిన పారా-సైక్లిస్టులను శోబు యార్లగడ్డ సత్కరించారు. హ్యాండ్ సైక్లిస్ట్ యోగేష్ అహిరే (కాంస్య పతకం), ప్రపంచ నెంబర్ 5 అర్షద్ షేక్ (రజత పతకం), ప్రపంచ నెంబర్ 2 జ్యోతి గదేరియా (బంగారు పతకం)లను ఘనంగా సత్కరించారు. అర్షద్, జ్యోతి పారాలింపిక్స్‌కు అర్హత సాధించారు. పారాలింపిక్స్‌కు పారాసైక్లింగ్‌లో భారతదేశం తరుపున మొట్టమొదటి అర్హతగా గుర్తింపు పొందారు. సీనియర్స్ మిక్స్‌డ్ విభాగంలో పోటీపడి పారా షూటింగ్ ప్రపంచకప్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్న జేఎన్వీకి చెందిన 15 ఏళ్ల పావని బానోత్‌ను కూడా సత్కరించారు.

# ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా కలెక్టరేట్ -11 జట్టు

**బహుమతులు అందజేసి ప్రముఖ ఈఎన్‌టి వైద్యనిపుణులు డాక్టర్ బి.ఎస్.రావు**



కొత్తగూడెం, జూన్19(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చేకూరి వెంకట్ ఆదేశాల మేరకు భద్రాద్రి జిల్లా కోచ్ సన్నీ సోబర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ ఈఎన్టి వైద్య నిపుణులు డాక్టర్ బి.ఎస్. రావు సహాయ సహకారంతో కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ గత నాలుగు రోజులుగా దిగ్విజయంగా నిర్వహించారు. దీనిలో భాగంగా బుధవారం ఫైనల్స్‌లో సింగరేణి కొత్తగూడెం ఏరియా జట్టు కలెక్టరేట్ - 11 జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన రెవెన్యూ కలెక్టరేట్ 11 జట్టు నిర్ణీత 18 ఓవర్లకు గాను ఏడు వికెట్లు కోల్పోయి 142 పరుగులు సాధించింది. 143 పరుగుల లక్ష్యాన్ని సింగరేణి జట్టు ముందుంచింది. సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన సింగరేణి జట్టు 17.4 ఓవర్లకే 136 పరుగులకు ఆలౌట్ అయి ఓటమిపాలైంది. ఇరుజట్లు హోరా హోరిగా తలపడగగా సింగరేణి జట్టుపై 7 పరుగుల తేడాతో కలెక్టరేట్ 11 జట్టు ఘన విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. అనంతరం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ ఈఎన్టి స్పెషలిస్ట్ డాక్టర్ బి.ఎస్. రావు, జిల్లా కలెక్టరేట్ సూపర్వైజర్ శ్రీనివాస్, సింగరేణి డీవైజీఎం పాలడుగు శ్రీనివాస్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ ఇఎన్టి స్పెషలిస్ట్ బి.ఎన్ రావు మాట్లాడుతూ మరో మూడు నెలలు ఒక అద్భుతమైన ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామని తెలియజేశారు. లక్ష రూపాయలు ప్రైజ్ మనీతో పాటు అనేక బహుమతి ప్రధానోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ బహుమతి ప్రధానోత్సవానికి క్రీడాకారులు క్రీడామేమానులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికంగా ఎదగడానికి 'యోగా' ఒక మార్గం

**అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ యోగా ప్రాక్టీషనర్ డాక్టర్ దీప్తి తర్లపల్లి**




హైదరాబాద్, జూన్19(కెరటం ప్రతినిధి)

ఆధ్యాత్మికంగా ఎదగడానికి యోగా ఒక మార్గమని అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) యోగా ప్రాక్టీషనర్ డాక్టర్ దీప్తి తర్లపల్లి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన పురస్కరించుకొని ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి మిలియన్ల మందిని యోగా చేయడానికి ఒకచోట చేర్చే క్రేజీ డేగా ఈరోజు మారిందన్నారు. అయితే, ధ్యానం, మంత్రాలు, ఇతర ఆధ్యాత్మిక అభ్యాసాలు వ్యక్తుల ఉన్నత స్వభావానికి, విశ్వానికి దగ్గరగా తీసుకురావడానికి ఉద్దేశించబడినవన్నారు. ఇది శారీరక భంగి మలను (ఆసనాలు), శ్వాస నియంత్రణ (ప్రాణాయామం), ధ్యానం, నైతిక సూత్రాలు (యామాలు, నియమాలు) సమీకృతం చేయడం లక్ష్యం గా పెట్టు కుందన్నారు. ఇది ఒకరి శరీరం, మనస్సులో సమతుల్యత, సామరస్యాన్ని ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. భారతదేశ ఆధ్యాత్మికత ఒక ప్రధాన విషయంగా యోగాతో అనుబంధం కలిగి ఉందన్నారు. ఈ బోధనలు కుటుంబం ద్వారా లేదా గురువుల ద్వారా ముందు తరాలకు తీసుకెళ్లగలుగుతున్నారని తెలిపారు. ఇప్పుడు యోగా ప్రపంచవ్యాప్తంగా శారీరక, మానసిక, భావోద్వేగ ప్రయోజనాలు పొందాలనుకునే అన్ని వర్గాల ప్రజలకు ప్రసిద్ధ ఆరోగ్య సాధనంగా మారిందన్నారు. ఇటీవల కాలంలో యోగా అనేది సాధారణంగా ఫిట్నెస్, స్ట్రెస్ మేనేజ్మెంట్తో పాటు స్పష్టమైన ఆలోచనతో ముడిపడి ఉందన్నారు. చాలా మంది శరీర సౌల భ్యం, శక్తి, సాధారణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రారంభిస్తున్నా రని తెలిపారు. యోగా స్టూడియోలు, ఆన్లైన్ తరగతులు, యాప్ల ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మందికి ప్రాక్టీస్ని అందుబాటులోకి తెచ్చాయన్నారు. యోగా వివిధ అవసరాలు, కోరికలను లక్ష్యంగా చేసుకునే విన్యాస, హఠ, అష్టాంగ లేదా యిన్ యోగా వంటి అనేక శైలులను కలిగి ఉందన్నారు. ఈ వైవిధ్యం అభ్యాసకుల వ్యక్తిగత లక్ష్యాలు, సామర్థ్యాలకు సరిపోయే శైలికి అనుమతి ఇస్తుందన్నారు. మానసిక దృఢత్వాన్ని కాపాడుకోవడంలో ముఖ్యమైన సాధనంగా ఉందన్నారు. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ని తగ్గించడంలో యోగా ఉపయోగపడుతుందని వివిధ అధ్యయనాలు నిరూపించాయన్నారు. శాస్త్రీయ పరిశోధనలో యోగాతో బలం, మానసిక ప్రశాంతత తదితర ప్రయోజనాలను ఉన్నాయని తేలిందన్నారు. నిర్దిష్ట ఆరోగ్య పరిస్థితులు, ఫిట్నెస్ స్థాయిలు, వ్యక్తిగత లక్ష్యాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వ్యక్తిగత యోగా ప్రణాళికలు మెరుగైన ఫలితాలు పొందేలా.. సాధనలో స్థిరత్వాన్ని కొనసాగించేలా చేస్తాయన్నారు. ఆన్లైన్ యోగా కమ్యూనిటీలు, వర్చువల్ తరగతుల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న యోగులను ఇంటరాక్ట్ అవడానికి ఒకరి నుంచి మరొకరు నేర్చుకోవడానికి అవకాశం కల్పిస్తుందన్నారు.



## నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చైర్‌పర్సన్

కొత్తగూడెం, జూన్19(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన జితేశ్ వి.పాటిల్‌ని కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ టి.శేషంజన్ స్వామి, మేనేజర్ సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు, మున్సిపాలిటీ స్థితగులని వివరించి ప్రగతి పథంలో నడిపించటానికి సహకరించాలి అని కోరారు. ఈ సందర్భంగా పూలబొకేకి బదులు నోట్‌పుస్తకాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

